# రాములు జయంతి, వర్ధంతి

-వాస్తు రామచంద్ర

పెంచలయ్య అర్ధము లేకుండా పరిగెత్తుతున్నాడు. పరిషత్ సంస్థ అధ్యక్షుడు రామనాథగౌడ్ హడావుడి పడుతున్నాడు. ఒక పొడుగాటి మనిషి 6-'6' ఎత్తు ఉంటాడు. తెల్ల ఖద్దరు చొక్కా 'ఫుల్ షర్టు' చొక్కాలకు పాతరకం బొత్తాసులు. భుజానికి వెనుక వైపునుంచి, ముందువైపు మోకాళ్ళవరకు ఖండువా. ఖండువాకు మూడు చారలు. కాషాయం, తెలుపు, ఆకుపచ్చన. తెల్లధోవతి కట్టు, విశాల ఫాలం, లోతుపాటి చారలతో నిండిన భృగుటి. విశాల "చెవులకు" అన్నీ మూలల వెంట్రుకలు. తెల్లని కాయబారిన శరీరము పళ్ళు తెరిస్తే, కోపము, ఆనందము సమానంగా కనపడుతున్నాయి. పాతకాలపు కిర్రుకిర్రు చెప్పులు. ఎద్దులకు లాలాలు కొట్టినట్లు పెద్ద చీలలు, బొటుకలు దగ్గర ముక్కోణా కారపు కిరీటం మాదిరి, చెప్పు కిరీటంలా, ఎత్తుకొని వుంటాయి. చెప్పుల సందుల్లో, అరికాళ్ళ పగులు, అను బంధంగా మట్టిచారలు కనపడుతున్నాయి. ఎర్రచారల పెద్దకళ్ళు. తలకు ఆముదము పట్టించి, అణచి దువ్విన వంకుల జుత్తు. శరీరము చెమటలు పట్టినట్లుంది. చేతులో పూల మాలల సంచి, వాలరు ఒక వైపు ఎత్తు కొని ఉంది. కోటేరు వేసిన ముక్కు ముక్కు రంధ్రాల గుండా, బయటకు కనపడే తెల్లని, నల్లని, ఎర్రని (మట్టిపట్టె) వెంట్రకలు. పాతకాలపు కఠినాచారాలు వెలగబెట్టే దేశ భక్తుడిలా ఉన్నాడు. పాత దేశ నాయకు లంటే బహుయిష్టంగా ఉంది. హాలులో కన్పించే, గాంధీ, నేతాజీ, నెహ్రు సర్దార్ పటేల్, భారీ పటాల్ని వీక్షణంగా చూస్తున్నాడు. నల్లని ఫ్రేములో నేలకొరిగేటట్లు ఉన్న అదనపు త్రాళ్ళతో కట్టిన, బిక్కుబిక్కుమంటూ, ఒక మూలకు వరిగిన పొట్టి శ్రీరాములు చిత్రము కన పడింది. భాషా రాష్ట్రాల ప్రయోక్తకు పట్టిన గతికి పళ్ళు కొరికాడు.

ఎవడ్రా! అక్కడ పెద్దగా కేకవేసాడు. ఆఫీసు అటెండర్లు పరిగెత్తుకుంటూ వచ్చారు. అందరికి ఇతను తెలిసినట్లుంది. అతని వాలకం చూస్తే తన్నేటట్లున్నాడు. ఏం? సార్ ఏం? సార్ అని చేతులు కట్టుకున్నారు. సెక్రటరీ సుందరయ్య గారెక్కడ? గౌడ్‌గారెక్కడ? మర్యాద పలుకే ఆ మాటలు విన్న, సుందరయ్య గౌడు ఈ రోజు ఏదో ముంచుకొని వచ్చినట్లు ఉందని ఊగిసలాడారు. వచ్చిన (సంగతి) వ్యక్తి వారికంతా, బాగా తెలిసినట్లున్నాడు. దూరంగా పెంచలయ్య గుమాస్తాను పిలిచి, ఈ రోజు ఏం? జరిగిందయ్యా. ఆ రాక్షసు డొచ్చాడు అన్నాడు గౌసు. ఈ లోపల సుందరయ్య తప్పుకున్నాడు. తనకు తెలియదన్నట్లు పెంచలయ్య గట్టిగా తలూపాడు. పి.ఎ. పొట్టి రమణయ్యను పిలిచి గౌడు ఈ రోజు ఎవరన్నా, జాతీయ నాయకులు పుట్టారా? చచ్చారా? గౌడు చిన్నగా, సైగ చేశాడు. పొట్టి రమణయ్య దొంగతనంగా కేలెండరు చూసాడు. పండుగ "లిష్టు"లో ఏ విశేషము లేదు. చిన్న తెలుగు

## నిక్షేపం

ఇన్నిపూలు కోసినావు
ఎందుకోసం, మాలీ!
అని నన్ను ఎవరైనా
ఎందుకు అడగాలి?
తనివారగ దోసిట ఈ పూలు నిలుపుకోకుంటే
కనులు చల్లబడవే మరి, పూలెందుకు పూయాలి?
ఇన్ని పూలు...
నారుపోసినప్పుడు గాని
నీరు పోసినప్పుడు గాని
నాచేతులు రేగడిలో నడిచి తడిమినప్పుడుగాని
మొలిచి నిలిచి మొగము వంచి మొక్కనవ్వినప్పుడు
గాని
తెలియలేదు నాగుండియ
లోతులలో లోని కాంక్ష!
ఇన్నిపూలు కోసినావు ఎందుకోసం,
అని నన్ను ఎవరైనా
ఎందుకు అడగాలి? ఎందుకు అడగాలి?

-జ్ఞాని

డైరీ పేజీలు, గుట్టుగా తిరిగేశాడు. ఏమి తోచలా?! మైండ్లో రిటైర్డ్ మాజీ యూనియన్ ప్రెసిడెంటు రామయ్యకు ఫోను చేశాడు. నెంబరు తెలివిగా వెతికి ఆవలి వైపు నుండి "నో రిప్లై" ఆతురగా మరలా రింగు చేశాడు. వాచ్‌మన్ అంటూ అయ్యగారు మదరాసు పోయాడు అని చెప్పాడు. రమణయ్య అవాక్కు అయి, గౌడు ముందర నీళ్ళు నమిలాడు. చేతులు కట్టుకున్నాడు. ఆ పెద్దమనిషి 'గౌడు' ఎక్కడా అని కేకవేసాడు. ఇక, 'గౌడ'కు తప్పించుకొనే స్థితి పోయింది. హాలు వేదికకు దగ్గరకు గౌడు, రమణయ్య, పెంచలయ్య చేరారు. ఏమయ్యా మర్యాదలేదయ్యా అంటూ, పొట్టి శ్రీరాములు పటము వైపు చూస్తుంటే, శ్రీరాములు వర్ధంతో, జయంతో అయి ఉంటుందని, ఆ ముగ్గురు నిశ్చయానికి వచ్చారు. ఆ, పెద్దాయన గాంధీ బొమ్మ వైపుకు చూసాడు. ఐతే, ఇది గాంధి జయంతో, వర్ధంతో అయి ఉండాలనుకున్నారు. మరలా సైగచేసుకున్నారు. ఈసారి, ఆ పెద్దమనిషి నెహ్రూ బొమ్మ వైపు చూసాడు. ఖచ్చితంగా నెహ్రూ వర్ధంతో, జయంతో అయి ఉంటుందని ప్రమాణ పూర్తిగా సైగ చేసికొన్నారు. మరలా ఆ పెద్ద మనిషికి శ్రీరాములు పటం పైకి దృష్టి మళ్ళింది. ఆ పటము వైపు నడుస్తున్నాడు ఆ పెద్ద మనిషి. ఈ ముగ్గురికి జంకు ఏర్పడింది. పెంచలయ్యకు సైగచేసి, ఆ పెద్ద మనిషినే అడుగు ఎవరి జయంతో, ఎవరి వర్ధంతో తేల్చుకొని రమ్మన్నాడు గౌస్. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పెంచలయ్య పెద్దాయనకు నమ్రతతో నమస్కారము చేసి, ఆ 'పటం' దగ్గర ఎందుకున్నారు సార్! ఎవరి వర్ధంతో, ఎవరి జయంతో చెప్పండి సార్! ఎన్నో వర్ధంతో, ఎన్నో జయంతో చెప్పండి సార్ అన్నాడు.

పెద్దాయన కోపం చాలించి నవ్వసాగాడు. ఆ ముగ్గురికి ప్రాణం కుదట పడింది. పెంచలయ్య చనువు దిగినట్లు నవ్వితే ఎట్ల సార్! విషయం చెప్పండి 'మా అయ్యగారు' ఉపన్యాసము యివ్వాలట. పెద్దమనిషికి నవ్వాగ లేదు. పొట్టి శ్రీరాములు 16.3.1901 జన్మించారయ్యా. ఈ రోజు ఆయన 105వ జయంతయ్యా? శ్రీరాములు గారు మన జిల్లా వారు భాషా రాష్ట్రాలు ఏర్పాటుకు ఉద్యమ నాయకుడని క్లుప్తంగా చెప్పాడు. కొసకు పెద్దాయన్న మొదట మాట్లాడమని, పెంచలయ్యకు సైగ చేశాడు గౌడు. ఆయన ఉపన్యాసాన్ని పొట్టి రమణయ్య నోట్ చేసుకొని, 'గౌడు' గారికి చిట్టా యిచ్చాడు. గౌడు గారికీ తోకలోని ప్రాణం 'తల' లోనికి వచ్చినట్లయింది. దొంగతనంగా ఆ చిట్టా తీసి ఉపన్యసించాడు. పెద్దాయన, ఈయన, రాములుగారికి పటానికి పెద్దాయన తెచ్చిన పూల మాలలు వేసి దణ్ణం పెట్టారు. కార్యక్రమము అవగానే, విషయం తెలియజేయని, తెలుసుకోలేని పిఏ పొట్టి రమణయ్యను షరిషత్ అధ్యక్షుడు సస్పెన్షన్ చేశాడు. పెంచలయ్య పెద్దాయన్న కలుసుకొని, విషయం తెలియచెప్పినందులకు మొదట తప్పుగా మన్నించి వదలివేసాడు. ■

## లెక్కింపు

ముక్కలుగా తెగిపడిన ప్రతిసారీ
లెక్కింపు మొదలు
కత్తిరింపులో ఎన్ని తానులు వృథా అవుతున్నాయ్
కత్తెరగాట్లు పడ్డ ప్రతిసారీ
కన్నీటి సుడిగుండం
కుంగిపోయిన శరీరం లోతెంతో కొలవాలి
ఒరిగిపోతున్న శిఖరం ఏటవాలు నీడను
తూకం వెయ్యాలి
తరాజులో రాళ్లు తరిగిపోతున్న కొద్దీ
బరువు పెరిగిపోతుంటుంది
లోతులకెళ్లిన కొద్దీ లొసుగులు విస్తరిస్తుంటాయి
పెళ్లలు పెళ్లలుగా గోడలు కూలిపోతుంటాయి
కొలతల్లో ఇన్ని అవకతవకలేమిటి
రసాయనిక చర్యల్లో ఇన్ని అపశ్రుతులేమిటి

ఇంతకీ తరుగెక్కడ ఉందో పసిగట్టాలి
విరిగిపడుతున్న కొండచరియల్ని
ఒడుపుగా నిలబెట్టాలి
ఎన్ని ముక్కలైతేనేం అతికించుకుంటూ పోతేసరి
వ్యర్థాలను వడగట్టుకుంటూ పోతేసరి
నీడవెంటే నిజాలను చల్లుకుంటూ పోతేసరి
భారమంతా తేలిపోతుంది

ఇప్పుడు లెక్కలన్నీ సరితూగుతాయి!

-పూర్ణ లలిత